Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

సోమవారం, ఆగస్టు 25, 2025

Special



# పల్లె నుంచి గ్లోబల్ ఐకాన్ వరకూ

## రజినీకాంత్ సంగాని ప్రస్థానం

**సాధారణ వ్యక్తిలో అసాధారణ శక్తిని నిరూపించిన రజినీకాంత్ సంగాని**

- నల్లగొండ జిల్లా బాలెంల నుంచి అమెరికా వరకు అకుంఠిత దీక్షతో ఎదిగిన తీరు
- గ్లోబల్ మున్నూరుకాపు అసోసియేషన్ వ్యవస్థాపకుడిగా సమాజసేవ
- విదేశాల్లో ఉన్నా మాతృభూమిని , మాతృభాషను మరువని గొప్ప మనసు
- యువతకు స్ఫూర్తిగా నిలిచిన ఆయన జీవన తత్వం, విజయ రహస్యం
- అసాధారణ ప్రస్థానం.. స్ఫూర్తిదాయక జీవితం

**వాయిస్ టుడే ,హైదరాబాద్**

నల్లగొండ జిల్లాలోని ఒక చిన్న పల్లెటూరు నుంచి అంతర్జాతీయ స్థాయిలో తన కమ్యూనిటీ కోసం అహర్నిశలు శ్రమిస్తూ, సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్న అసాధారణ వ్యక్తి రజినీకాంత్ సంగాని. తన కోసం కాకుండా పరుల కోసం జీవించడమే తన జీవన ధర్మంగా భావించే ఈయన, నేటి యువతకు ఒక గొప్ప స్ఫూర్తి. ప్రపంచ వ్యాప్తంగా తన కమ్యూనిటీ ప్రజలను ఏకతాటిపైకి తెచ్చేందుకు నిరంతరం కృషి చేస్తున్న రజినీకాంత్ ప్రస్థానం ఎందరికో ఆదర్శనీయం.

### బాలెంల నుంచి అమెరికా వరకు

1972, మే 25న నల్లగొండ జిల్లా, బాలెంల గ్రామంలో ఉపాధ్యాయులైన అనంతరాములు, అహల్య దంపతులకం రజినీకాంత్ జన్మించారు . తల్లిదండ్రుల నుంచి అలవడిన క్రమశిక్షణ, విలువలు, అంకితభావం చిన్ననాటి నుంచే ఆయన వ్యక్తిత్వంలో భాగమయ్యాయి. బాలెంల గ్రామంలో ప్రాథమిక విద్యను పూర్తి చేసిన ఆయన, గుంటూరులోని విజ్ఞాన్ జూనియర్ కాలేజీలో ఇంటర్, హైదరాబాద్‌లోని వాసవి ఇంజినీరింగ్ కాలేజీలో సివిల్ ఇంజినీరింగ్ పూర్తి చేసి ఉన్నత విద్యను సాధించారు. పట్టుదలే ఆయనకు ఆయుధం.. చదువులో, జీవితంలో ఎదురైన ఆటుపోట్లను ఎదుర్కొంటూ, పట్టుదలతో ముందుకు సాగి తనకంటూ ఒక ప్రత్యేకమైన మార్గాన్నీ నిర్మించుకున్నారు.

### అమెరికాలో కష్టాలు.. విజయాలు

ఇంజినీరింగ్ పూర్తయ్యాక నిర్మాణ రంగంలోకి అడుగుపెట్టిన రజినీకాంత్, 1998 వరకం కన్‌స్ట్రక్షన్ విభాగంలో పనిచేశారు. జీవితంలో కొత్త మార్గాలు అన్వేషించాలనే తపన ఆయనను అమెరికా వైపు నడిపించింది. అమెరికాకు వెళ్ళిన తర్వాత ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొన్నా, వాటిని ధైర్యంగా ఎదుర్కొని మెట్టుమెట్టుగా ఎదిగి ఉన్నత స్థాయికి చేరుకున్నారు. "కష్టం వచ్చినా కృంగిపోను, విజయం వచ్చినా పొంగిపోను" అనే జీవన మంత్రాన్నీ ఆయన నమ్మారు.

### సమాజసేవతో గ్లోబల్ ఐకాన్‌గా

వ్యక్తిగత విజయాల కంటే సమాజ క్షేమానికే ప్రాధాన్యత ఇచ్చిన రజినీకాంత్, అమెరికాలో మున్నూరుకాపు కమ్యూనిటీ వారు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించారు. ఆ సమస్యలకు పరిష్కారం చూపడమే లక్ష్యంగా "గ్లోబల్ మున్నూరుకాపు అసోసియేషన్ (GMA)"ను స్థాపించారు.

### ఈ అసోసియేషన్ ప్రధాన లక్ష్యాలు

- విద్య, ఉద్యోగం, ఉపాధి కోసం అమెరికాకు వచ్చే వారికి ఉచిత సహాయం అందించడం.
- ఆపదలో ఉన్నవారికి అండగా నిలబడడం.
- ప్రపంచవ్యాప్తంగా మున్నూరుకాపుల ఐక్యతను బలోపేతం చేయడం.
- చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలను ప్రపంచానికి పరిచయం చేయడం.

ఆగస్టు 30, 31 తేదీలలో వాషింగ్టన్ డీసీలో జరగబోయే మున్నూరుకాపు మహాసభకం కన్వీనర్‌గా వ్యవహరిస్తూ, ఈ సభను విజయవంతం చేసేందుకు రజినీకాంత్ అహర్నిశలు శ్రమిస్తున్నారు.




### మా అసోసియేషన్ లక్ష్యం స్పష్టంగా ఉంది

- అమెరికాక వచ్చే వారికి అండగా నిలవడం
- విద్య, ఉద్యోగం, ఉపాధి విషయంలో సహాయం చేయడం
- ఆపదలో ఉన్నవారికి తోడుగా ఉండడం
- మన కమ్యూనిటీ చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలను ప్రపంచాకి పరిచయం చేయడం.

ఆగస్టు 30, 31 తేదీల్లో వాషింగ్టన్ డీసీలో జరగబోయే మహాసభ కూడా ఇదే ఆలోచన ఫలితం. ఈ సభ విజయవంతం కావడం అంటే కేవలం ఒక కార్యక్రమం కాదు, మన కమ్యూనిటీకి గ్లోబల్ ఐక్యత చిహ్నం

### మాతృభూమి పట్ల మమకారం

విదేశాల్లో స్థిరపడినా, పుట్టిన ఊరికు , పెరిగిన నేలను ఆయన ఎన్నడూ మరిచిపోలేదు. బాలెంల గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యను గుర్తించి, స్వయంగా ఒక వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ ఏర్పాటు చేశారు. "ఎంత సంపాదించామన్నది ముఖ్యం కాదు, ఎంతమందికి సేవ చేశామన్నదే ముఖ్యం" అని ఆయన నిశ్చయంగా చెబుతారు. ఇది ఆయన గొప్ప మనసుకు నిదర్శనం.

### సమాజానికి చైతన్య కేతనం

జీవితంలో ఎన్నో ఆటుపోటులను ఎదుర్కొన్నా, పట్టుదల, కృషితో అసాధ్యాన్నీ సైతం సుసాధ్యం చేయవచ్చని నిరూపించారు రజినీకాంత్ సంగాని. ఆయన జీవితం మానవతా విలువలకని, కమ్యూనిటీ ఐక్యతకు ప్రతీక. సమాజానికి చైతన్యాన్నీ , ప్రేరణను అందించే శక్తి ఆయనలో ఉంది.

### నేను సాధారణమైన మనిషినే... పట్టుదలతో కష్టపడ్డవారికి అసాధ్యం అనేది ఉండదు

నేను సాధారణమైన మంషినే. కానీ నా మనసు ఎప్పుడూ అసాధారణమైన లక్ష్యాల కోసం పరుగెడుతూనే ఉంటుంది. నాకు నేర్పింది నా తల్లిదండ్రులే ఇద్దరూ టీచర్లు. వారు క్రమశిక్షణ, విలువలు, మానవతా బోధనలు నాలో నాటారుబాలెంల గ్రామంలో పుట్టి పెరిగిన నేను, చదువు కోసం గుంటూరు, హైదరాబాద్ వెళ్లాను. సివిల్ ఇంజినీరింగ్ పూర్తి చేశాను. మొదట్లో కన్‌స్ట్రక్షన్ రంగంలో పనిచేశాను. కానీ జీవితం అక్కడే ఆగిపోలేదు. ఏదైనా సాధించాలి, కొత్తదనం ప్రయత్నించాలి అన్న తపన నన్ను అమెరికా వైపు నడిపించింది.అమెరికాకు వెళ్లిన రోజులు సులభం కావు. ఎన్నో కష్టాలు, ఒంటరితనం, పరీక్షలు ఎదురయ్యాయి. కానీ నేను ఎప్పుడూ ఒక మాట నమ్ముకున్నాను కష్టం వచ్చినా కృగిపోకూడదు, విజయం వచ్చినా పొంగిపోకూడదు. ఆ ధైర్యమే నన్ను నిలబెట్టింది.విజయం సాధించిన తర్వాత నాకు ఒక్క ఆలోచన వెంటాడినది నా లాంటి వారు అమెరికాకు వస్తే ఇబ్బందులు పడకూడదు. అదే ఆలోచన గ్లోబల్ మున్నూరుకాపు అసోసియేషన్ ( జీఎం ఏ)కి పునాది వేసింది. జీఎంఏ స్థాపకుడిగా, లక్షలాది కుటుంబాల కోసం సేవ చేయడం నాకు గర్వంగా ఉంది. విదేశాల్లో ఉన్నా నా పల్లె బాలెంలను నేను ఎప్పుడూ మర్చిపోలేదు. గ్రామ ప్రజలకు తాగునీటి సమస్యలు ఉన్నప్పుడు వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ ఏర్పాటు చేశాను. ఎంత సంపాదించాం అనేది ముఖ్యం కాదు, ఎంతమందికి ఉపయోగపడ్డాం అనేదే అసలు జీవితం.నా జీవన గమనం ఒక సత్యాన్నీ నాకు నేర్పింది పట్టుదలతో కష్టపడ్డవారికి అసాధ్యం అనేది ఉండదు.నేను కోరుకునేది ఒక్కటే మన కమ్యూనిటీ, మన సమాజం బలోపేతం కావాలి. మనమందరం కలిసి ముందుకు సాగితే, మన చరిత్రను, మన సంస్కృతిం ప్రపంచాంకి చూపించగలుగుతాం.

**- సంగాని రజినీకాంత్ జీఎంఏ కన్వీనర్**



